# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## దళారుల పెత్తనమస్తది

కాంగ్రెస్ ధరణి తీసేస్తామనడం మూర్ఖత్వపు ఆలోచన. సీఎం కెసీఆర్ ప్రవేశపెట్టిన ధరణితో భూముల హక్కులపై దళారుల పెత్తనం పూర్తిగా తొలిగిపోయింది. లంచాల బాధ పోయింది. ఒకరి పొలం మరొకరి మీద మార్చడం వంటివి లేనే లేవు. ధరణి తోనే రైతుల భూములకు భద్రత. దాంతోనే మాకు పెట్టుబడి సాయం అందుతుంది. మంచిగా పంటలు పండించుకుంటున్నం. ధరణి పోర్టల్‌తోనే రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. అట్లాంటిది కాంగ్రెసోళ్లు ధరణి రద్దు చేస్తామనడం సరికాదు. ఉమ్మడి రాష్ట్రంలో భూముల సమస్యలతో రైతులు పడ్డ కష్టాలు ఇగ చాలు. మళ్లీ అట్లాంటి రోజులు రావద్దంటే కాంగ్రెస్‌ను రానీయద్దు.

**- సందవేని కనకయ్య, రైతు, గన్నేరువరం**



## మళ్లీ అధికారుల చుట్టూ తిప్పుతరా?



ధరణి రాకముందు నా పేరు మీద పట్టా అయినా భూమిని ఎక్కించడానికి కొన్ని రోజులు ఆఫీసర్ల సుట్టు తిరగాల్సి అచ్చింది. అదే మొన్న ధరణి అచ్చినంక పట్టా చేసుకున్న. వెంటనే ఆన్‌లైన్‌లో నా పేరు మీద భూమి కనిపించింది. పాత కాలానికి, ధరణి వచ్చినంక పరిస్థితి చూస్తే నాకు ఆశ్చర్యం అనిపించింది. పట్టా ఆయిన వెంటనే రికార్డు మన పేరు మీద రావడం ఎంత అద్భుతం. ఇసొంటి పకడ్బందీ రికార్డులు నాకు తెలిసి దేశంలో ఎక్కడా లేవు. ఒకవేళ కొందరు అన్నట్టు ధరణి తీసేస్తే.. తీసేసేటోళ్లు మంచిగానే ఉంటరు. కానీ ప్రజలు ఆఫీసులో సుట్టూ తిరుగుతరు. నా భూమిని నేనెక్కడ ఉన్న గూడ ఇప్పుడు ఫోన్లో చూసుకుంటున్న. ఇటువంటి నమ్మకమైన ధరణి తీసేస్తానంటే ఎట్లా.

**- వంగాల శ్రీనివాస్ రెడ్డి, రైతు, నుస్తులాపూర్ (తిమ్మాపూర్)**

## మళ్లీ లంచావతారులు వస్తరు..



నాకు కొంత భూమి ఉంది.. దాంతోటి మా చిన్న బాపోళ్లది ఏడెకురాలు గుత్తకుజేత్త. మునుపు భూమి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటె మేం హుజూరాబాద్ పోవాల్సి వచ్చేది.. ఇప్పుడు ఎమ్మార్వో ఆఫీసులనే చేస్తన్రు. అందరికీ అందుబాటులో ఉన్నది. పనులు కూడా తొందరగ అయితున్నయ్.. రైతులు ఇబ్బంది పడుతలేరు.. మునుపు మా ఊళ్లె బాల్‌రెడ్డి చిన్న కొడుకు భూమి రిజిస్ట్రేషన్‌కు సాక్షి సంతకానికి రమ్మంటె పోయిన.. అప్పుడు ఆ రైతు అరిగోస పడ్డడు.. వారం పది రోజులు ఆఫీసుల సుట్టూ తిరగడానికే పట్టింది.. భూమినివట్టి ఆఫీసులోళ్లు పైసలు వసూలు చేసింద్రు.. ఇప్పుడు ధరణి వచ్చినంక ఏం తిప్పలు లేవు.

**- తుమ్మలు కొమురెల్లి, రైతు, గద్దపాక(శంకరపట్నం)**

# మమ్మల్ని ముంచే కుట్ర

- మళ్లీ పాత పద్ధతితో ఆగం చేస్తరా
- పైరవీకారుల రాజ్యం తెస్తరా..
- ధరణిని రద్దు చేస్తే మళ్లీ గెట్టు పంచాయితీలే
- తాకులాటలు పెట్టే వాళ్లను తరిమి కొడుతం
- ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్‌ను రానివ్వం
- భూములను కాపాడే బీఆర్ఎస్‌కే మద్దతిస్తం
- స్పష్టం చేస్తున్న రైతులు

కరీంనగర్, నవంబర్ 24(నమస్తే తెలంగాణ): నాడు భూముల గొడవలు అన్నీ ఇన్నీ కావు.. అధికారులు చేసిన నిర్వాకానికి పాలోళ్ల మధ్య గెట్టు పంచాయితీలు.. అన్నదమ్ముల మధ్య కొట్లాటలు.. ఒకరి పేరు బదులు మరొకరి పేరు తప్పు రాస్తే దాన్ని సరిదిద్దుకోడానికి ఏండ్లకాలంగా అధికారుల చుట్టూ తిరిగేది. ఒక్క తిరుగుడే కాదు.. వాళ్ల డిగినన్ని పైసలు ముట్టచెప్పనిదే ఫైలు ముంగటికి పోకపోయేది.. ఈ మధ్యల పైరవీకారులు బతికేది.. చేతిల ఇన్ని పైసలుండి కొంత భూమి కొందామనుకునేటోళ్లకు చుక్కలు చూపించేది. రిజిస్ట్రేషన్ చేసుకోడానికి రిజిస్ట్రేషన్ ఆఫీసు దగ్గర రోజంతా పడిగాపులు పడేది.. అక్కడ ఎంతో కొంత ముట్ట చెప్పనిదే పని కాకపోయేది. పేపర్లు చేతికచ్చినంక మ్యుటేషన్‌కనీ తాసిల్దార్ ఆఫీసుకు పోతే అక్కడా నెలల తరబడి తిప్పుకునేది.. వీఆర్వోలు ఆ పేపర్ లేదు.. ఈ పేపర్ లేదు.. పేరు తప్పు పడ్డది.. అంటూ ముప్పుతిప్పలు పెట్టేది. చివరికి అన్ని పేపర్లు సరిచేసుకుని పట్టుకెళ్తే తప్పిచ్చుక తిరిగేది.. చివరికి ఎంతో కొంత ముట్టచెప్తే కానీ పనిచేయకపోయేది. పహాణీలల్ల పేర్లు మార్చి ఇబ్బందులు పెట్టేది.. పాసుబుక్కులల్ల తీరొక్క కాలాలతో పట్టాదారుడికి.. కౌలుదారులకు తాకులాటలు ఉండేటివి.. ఇట్ల ఏండ్లకాలంగా కోర్టుల చుట్టూ తిరిగేది. గిట్ల రైతులను అరిగోస పెట్టిన దరిద్రపు వ్యవస్థ ధరణి రావడంతో పీడ విరగడైంది. ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించింది. భూములకు భద్రత లభించింది. ఒకరి భూమి మరొకరికి పోదన్న నమ్మకం కలిగింది. ఎక్కడి నుంచైనా తన పేరును భూమి ఉన్నదో లేదో చూసుకునే అవకాశం వచ్చింది. ఇంత మంచి ధరణిని కాంగ్రెస్ వస్తే రద్దు చేస్తామంటుండడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతి వస్తే మళ్లీ గెట్టు పంచాయితీలు జరుగుతాయని, తాకులాటలు పెట్టే వాళ్లను తరిమి కొడుతామని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదని, అట్లాంటి పార్టీని రానివ్వమని, భూములను కాపాడే బీఆర్ఎస్‌కే మద్దతిస్తామని స్పష్టం చేస్తున్నారు.



## తాకులాటల కాంగ్రెస్‌ను తరిమికొడుతం

కాంగ్రెసోళ్లు తెస్తమంటున్న పాతపద్ధతితో రైతులకు తీరని నష్టం కల్గుతది. ప్రస్తుతం ఉన్న యాజమాని పట్టాలో కబ్జాదారులను, కౌలుదారుల పేర్లను చేర్చడంతో, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాలె. ఆ పద్ధతిల చాలా లోపాలున్నయి. మళ్లీ ఒకరికొకరు కొట్టుక సచ్చుడైతది. గిసోంటి తాకులాటలు పెట్టే కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి. కేసీఆర్ కొత్తగా తీసుకొచ్చిన ధరణితో వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. అపదలో భూమి అమ్ముకోవడానికి, కొనడానికి కూడా సులభంగా ఉంటది. మంచిగున్న ధరణిని తీసేసి కాంగ్రెసోళ్లు తలా తోకలేని పద్ధతి తెస్తామంటే ఊరుకుంటమా?. ఆ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ రైతులను ముంచే మాటలు మాట్లాడుతంది. కాంగ్రెస్‌ను నమ్మేదే లేదు. కేసీఆర్ సారునే గెలిపించుకుంటం.

**- అనుముల కొండయ్య, గోపాల్‌పూర్(కరీంనగర్ రూరల్)**

## ఆగం చేసే కాంగ్రెస్‌ను నమ్మేది లేదు

రైతులు గతంలో పడ్డ ఇబ్బందులన్నీ ధరణితో పోయినయ్. ఒకప్పుడు పాస్‌బుక్కుల్లో సవరణలు చేయాలంటే ఏండ్ల కాలంగా తిరిగేది. పైసలు తీసుకున్న రెవెన్యూ అధికారులు పనిచేయలేదు. ఎన్నో సమస్యలను ధరణి పరిష్కరించింది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే అప్పటికప్పుడే పాస్ బుక్‌లలో నమోదు కావడంతో అవకతవకులకు పాల్పడే అవకాశం లేకుండా పోయింది. అలాగే, జిల్లా కలెక్టర్ పరిధిలో లాగిన్ ఉండటంతో రెవెన్యూలో కింది స్థాయి సిబ్బంది మార్పులు చేర్పులు చేసే అవకాశం లేకపోవడంతో సమస్యలు రావడం లేదు. భూముల అమ్మకాలు, కొనుగోళ్లు నిమిషాల్లోనే అవుతున్నయి. అవినీతికి ఆస్కారం లేకుండా పోయింది. అంత గొప్ప ధరణిని కాంగ్రెసోళ్లు రద్దు చేస్తామనడం మూర్ఖత్వం. వాళ్లు మళ్లీ పాతపద్ధతి తీసుకస్తామంటున్నరు. అట్లయితే మళ్లీ పైరవీకారులు రాజ్యమేలుతరు. లంచావతారులు పుట్టుకొస్తరు. రైతులను ఆగం చేస్తరు. అట్లాంటి కాంగ్రెస్‌ను ఎట్టిపరిస్థితిల్లో నమ్మేది లేదు.

**- ఎం సంతప్‌రెడ్డి, కొత్తపల్లి**



## ధరణి పోతే రైతులకు గోసే..

కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తామనుడు పద్ధతి కాదు. ధరణి వచ్చిన తర్వాతనే ఒకే దగ్గర రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయిపోతున్నయి. రైతులు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పినయ్. కేసీఆర్ సీఎం అయినంక రైతులకు అవస్థలు లేవు. వేరే సర్కారు వస్తే రైతుల కష్టాలు మళ్ళీ మొదలైతయ్. రైతులు బ్రోకర్లు, పట్వారీల వెంట తిరిగి లంచాలు ఇవ్వాల్సి వస్తది. **- పెసరి చిన్న ఎల్లయ్య, రైతు, (చిగురుమామిడి)**



## రైతులను ఇబ్బంది పెట్టే కుట్ర

ధరణితో భూముల సమస్యలు తీరినయ్. కొత్తపాస్‌బుక్కులు రావడంతో పాటు రిజిస్ట్రేషన్ మండలంలనే అవుతున్నది. మునుపు భీమదేవరపల్లికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుని వచ్చి ఇక్కడ పట్వారీలకు ఆ కాగితాలు ఇచ్చి తిరిగేది. ఇప్పుడు అదేదీ లేదు. అన్నీ రిజిస్ట్రేషన్‌తోనే వస్తున్నయి. కాంగ్రెస్ భూమాత పెడుతామంటంది. మళ్లీ పాతపద్ధతి తేవాలని చూస్తంది. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదుగానీ, రైతులను మళ్లీ ఇబ్బంది పెట్టే కుట్ర చేస్తున్నది.

**- కచ్చు రవి, రైతు, వెన్కెపల్లి(సైదాపూర్)**



## డెవలప్ అంటే పెద్దమోటర్లు పెట్టుకునుడా..?

కాంగ్రెసోళ్లు ఎవుసాన్ని డెవలప్ సేత్తమని రైతులను ఆగంపట్టిచ్చేలా ఉన్నరు. ఇప్పుడు అందరం మూడు ఎస్వర్ల మోటర్ వాడుతన్నం. లేకపోతే ఐదు ఎస్వర్ల మోటర్ వాడుతన్నం. కని రేవంత్ పదెస్వర్ల మోటర్‌తోని మొత్తం పారిచ్చుకోమంటండు. ఏమన్న రైతుల గురించి తెలుసో లేదో మరి ఆయనకు. పెద్ద మోటర్లు పెట్టుకుంటే డెవలప్ అవుడు అనుకుంటండో ఏందో. రైతులు ఇప్పుడిప్పుడే ఆలోసిస్తన్రు.



**-గంకిడి సత్యనారాయణరెడ్డి, రైతు (తిమ్మాపూర్)**

## రైతుల అవసరాలు వాళ్లకేం తెలుసు?



24 గంటల ఉచిత కరెంటుతో బంగారం లాంటి పంటలు పండిస్తున్నం. కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డికి వ్యవసాయం మీద కనీస అవగాహన లేదు. చిన్న, సన్నకారు రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడరు అనే విషయాన్ని గుర్తించాలి. ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు రైతులకు ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం ఇలా రైతులతో రాజకీయం చేస్తున్నరు. వ్యవసాయం మీద అవగాహన లేని కాంగ్రెస్ నాయకులకు రైతుల పని, వారి అవసరాలు ఏం తెలుసు? అందుకే 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసే కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉంటం.

**- కొమ్మెర రాజిరెడ్డి, రైతు, గొల్లపల్లి(తిమ్మాపూర్ రూరల్)**

**IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : KARIMNAGAR**

S.O.P.No. 3 OF 2023

Between:-

**M.D. Abdul Rafee and others** ...Petitioner/s

**// AND //**

**The Branch Manager and others** ...Respondent/s

To,

To whom so ever it may concern.

Whereas the above named Plaintiffs has instituted the Suit for declaration of status in favour of them. The said suit stands posted on 14-12-2023, at 11-00 AM answer the claim your appearance.

Therefore anybody has got any objection which regards to the claim right and interest in the above said suit, they may appear by person or through an Advocate on 14-12-2023, at 11-00 A.M before the Hon'ble court and to answer the claim. Failing which, the matter will be heard and decided in your absence.

**By order of the Honourable Court**

Date: 25-11-2023 Place: Karimnagar

Sd/- **NERELLA LAXMIRAJAM,**
Advocate, Mancherial. Cell: 9848481924